www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
16 నవంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



అవినీతి అసమర్థ పాలకులను ఓడిద్దాం

5



పదవులు కేసీఆర్ కుటుంబానికి..

## బాధలు ప్రజలకి

- స్వీట్లు పంచినట్లు ఇంట్లో పదవులు పంచారు.
- రాష్ట్ర ప్రభుత్వం మీద విరుచుకుపడ్డ
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్....

6



## బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి
- నియోజకవర్గంలో అభివృద్ధి చూసే పార్టీలో చేరికలు

5



## లాస్యను గెలిపిద్దాం... సీఎం కానుకిద్దాం.

నియోజకవర్గంలో కారు దూకుడే కనిపిస్తుందని వివరించారు. నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన ఆయన పలుమార్లు స్థానిక నేతలు పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారిని బుజ్జగించారు.

6

## కూకట్‌పల్లి నియోజకవర్గం
# గడపగడపకి కాంగ్రెస్

- కాంగ్రెస్ విజయానికి ఆరు గ్యారెంటీ పథకాలే కీలకం
- బండి రమేష్ విజయం కోసం ప్రచారంలో దూసుకుపోతున్న బండి లకుమాదేవి

..మిగతా | 2 | లో





# మధుయాష్కీగౌడ్ ఇంట్లో
# అర్ధరాత్రి సోదాలు

- బీఆర్ఎస్ ఒత్తిడితోనే చేస్తున్నారని మధుయాష్కీ ఆరోపణ
- ఎన్నికల సంఘానికి కంప్లైంట్ చేస్తానని వెల్లడి

**ఎల్బీనగర్, విశాల భారతి:** పీసీసీ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్‌అభ్యర్థి మధుయాష్కీగౌడ్‌ఇంట్లో పోలీసులు మంగళవారం అర్ధరాత్రి సోదాలు చేయడం కలకలం రేపింది. హయత్‌నగర్ వినాయకనగర్‌లోని ఆయన తాత్కాలిక నివాసంలో గత అర్ధరాత్రి ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసులు కలిసి సోదాలు చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కీ అనుచరులు, పోలీసుల కు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. తనిఖీల పేరుతో మధుయాష్కీ కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు.
బీఆర్ఎస్ ఒత్తిడితో తనిఖీల

..మిగతా | 2 | లో

## కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన గాలి

- పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు లేదు
- కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం, నాకు మోసం చేసింది
- త్వరలో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తా
- 1గాలి అనిల్ కుమార్



**పటాన్ చెరువిశాలభారతి :** ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. టిపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంటు ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. మరో రెండు రోజుల్లో తమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా

..మిగతా | 2 | లో

## ఓట్ల కోసమే బీఆర్ఎస్
# మోసపూరిత హామీలు

- మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తిగా విఫలం
- ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి

**ఎల్బీనగర్, విశాల భారతి :** ఎల్బీనగర్ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనలో బీఆర్ఎస్‌ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాగోల్ డివిజన్ పరిధిలో ఆయన కార్పొరేటర్ చింతల అరుణ

..మిగతా | 2 | లో



vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
02
గురువారం, 16 నవంబర్ 2023
హైదరాబాద్





# మధుయాష్కీగౌడ్ ఇంట్లో అర్ధరాత్రి సోదాలు

- బీఆర్ఎస్ ఒత్తిడితోనే చేస్తున్నారని మధుయాష్కీ ఆరోపణ
- ఎన్నికల సంఘానికి కంప్లైంట్ చేస్తానని వెల్లడి

**ఎల్బీనగర్, విశాల భారతి:** పీసీసీ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ ఇంట్లో పోలీసులు మంగళవారం అర్ధరాత్రి సోదాలు చేయడం కలకలం రేపింది. హయత్‌నగర్ వినాయకనగర్‌లోని ఆయన తాత్కాలిక నివాసంలో గత అర్ధరాత్రి ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసులు కలిసి సోదాలు చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కీ అనుచరులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. తనిఖీల పేరుతో మధుయాష్కీ కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఒత్తిడితో తనిఖీల పేరుతో పోలీసులు తన ఇంట్లోకి చొరబడ్డారని మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ సోదాలపై పోలీసులు స్పందించారు. ఆయన ఇంట్లో పెద్ద ఎత్తున నగదు నిల్వచేసి, డబ్బులు పంపిణీ చేస్తున్నట్టు ఫిర్యాదులు రావడం వల్లే తనిఖీలు నిర్వహించినట్టు వివరణ ఇచ్చారు. రౌడీయిజం గుండాయిజం కబ్జాదారుల నుంచి ఎల్బీనగర్ ని కాపాడుకుందాం అని మధుయాష్కీ పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

## సుధీర్ నీ ఆటలు నా దగ్గర సాగవ్ జాగ్రత్త'

**నా పాదయాత్రని ఎవడూ ఆపలేడు**
**వార్నింగ్‌ఇచ్చిన మధుయాష్కీగౌడ్**

ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రానున్నది కాంగ్రెస్‌ప్రభుత్వమేనని మధుయాష్కీగౌడ్‌ఫైర్‌అయ్యారు. హయత్ నగర్ లో మంగళవారం అర్ధరాత్రి జరిగిన పోలీసుల దాడి తర్వాత రెట్టించిన ఉత్సాహంతో మధుయాష్కీగౌడ్ రెట్టించిన ఉత్సాహంతో ముందుకు కదిలారు. 'మనకోసం మధన్న పాదయాత్ర' 8వ రోజు కొనసాగింది. హయత్‌నగర్ మదర్‌డైరీ నుంచి ప్రారంభమైంది. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ నాయకులు చెమట చుక్కలు చిందించి మనం బలపరిచిన కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలబడి, గడపగడపకు ప్రచారం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ పాదయాత్రకు విచ్చేసిన ప్రతి ఒక్క కామ్రేడ్‌కు లాల్ సలాం అంటూ స్వాగతం పలికారు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఓడిపోతారనే భయంతో గులాబీ నేతలు అధికార యంత్రాంగాన్ని పావుల్లా వాడుతూ, మద్దతు దారులని కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేద్దామని భావించారు. కానీ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక బబ్బర్ షేర్ అని తెలుసుకోవాలి. న్యాయవాదిగా ప్రజలకు న్యాయం చేయడం తెలుసు బెదిరిస్తే ఎదరించడం తెలుసు అని ఫైర్ అయ్యారు. సుధీర్ రెడ్డి నీ ఆటలు నా దగ్గర సాగవు. జాగ్రత్త అని హెచ్చరించారు. హయత్ నగర్ గ్రామంలో పుట్టిన నేను ఈ గడ్డ రుణం తీర్చుకొనే గొప్ప అవకాశం లభించింది. నా కుటుంబ సభ్యులు నాకు సహకరిస్తే రేపు మీకు అన్నగా తమ్ముడిగా మీలో ఒకడిగా పరిపాలన కాకుండా సేవకుడిగా మీకు సేవలు అందిస్తానని. నియోజకవర్గం నుండి గుండాలను రౌడీలను గచ్చిబౌలికి తరిమేద్దామని అన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన గాలి

- పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు లేదు
- కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం, నాకు మోసం చేసింది
- త్వరలో భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తా
- గాలి అనిల్ కుమార్

**పటాన్ చెరువిశాలభారతి :** ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. టిపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంటు ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. మరో రెండు రోజుల్లో తమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణం ఆశోక్ నగర్ లోనీ తన కార్యాలయంలో గాలి అనిల్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఇన్నేళ్లు కష్టపడ్డానని, కష్టపడ్డ వారికి సముచిత స్థానం దొరకడం లేదన్నారు. స్వంత డబ్బులు ఖర్చు పెట్టుకొని పార్టీ కోసం పనిచేశానని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు పూర్తిగా అన్యాయం జరిగిందని వాపోయారు. గత ఐదేళ్లక్రితం టికెట్ ఇస్తానంటే కాంగ్రెస్ పార్టీలో చేరానని, ఆనాడు, ఈనాడు నాకు మోసం జరిగిందన్నారు. ఏఐసీసీ పెద్దలు మమ్మల్ని పలకరించారు కానీ, ఇంత జరిగిన రాష్ట్ర నాయకత్వం మమ్మల్ని పలకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర మనస్థాపం చెంది కాంగ్రెస్ పార్టీకి, పదవులకు రాజీనామా చేస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లకు ఫ్యాక్స్ ద్వారా రాజీనామా పత్రాన్ని పంపించారు. భవిష్యత్తు కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తానని గాలి అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ మండల మైనారిటీ ప్రెసిడెంట్ అజమాత్ అలీ, నాయకులు నర్సింగ్ రావు, అన్వార్, హఫీజ్, సౌకత్, సమీ, ఫయాజ్, అబ్బాస్, మాసమ్, జూబ్బాయిర్, తన్వీర్ అఫ్రోజ్, నరేష్, ఉగ్గే శ్రీనివాస్, ఆవుల రమేష్ , ఆకుల యాదయ్య , బత్తుల రాములు, నాయికోటి వెంకటేష్, రామిని సందీప్ పాల్గొన్నారు.



# కూకట్‌పల్లి నియోజకవర్గం గడపగడపకి కాంగ్రెస్

- కాంగ్రెస్ విజయానికి ఆరు గ్యారెంటీ పథకాలే కీలకం
- బండి రమేష్ విజయం కోసం ప్రచారంలో దూసుకుపోతున్న బండి లకుమాదేవి

**కూకట్పల్లి,విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ ఎన్నారైస్ ఏ కాలనీలో నగ్మాదేవి ఇంటింటా ప్రచారం చేపట్టారు. కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ గెలుపు కోసం తన భార్య బండి లకుమాదేవి ఇంటింటికి వెళ్లి చేయి గుర్తుకు ఓటు వేసి బండి రమేష్ ని గెలిపించండి అంటూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు.ఆరు గ్యారెంటీ పథకాలలో కాంగ్రెస్ పార్టీ మహిళలకి పెద్దపేట వేశారు కాబట్టి చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ని గెలిపించాలి అని అన్నారు.. కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు స్థానిక లీడర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల కోసమే బీఆర్ఎస్ మోసపూరిత హామీలు

- మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తిగా విఫలం
- ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి

**ఎల్బీనగర్, విశాల భారతి :** ఎల్బీనగర్ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనలో బీఆర్ఎస్‌ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాగోల్ డివిజన్ పరిధిలో ఆయన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ రెండుసార్లు మోసపూరిత హామీలతో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఎల్బీనగర్‌నియోజకవర్గంలో అభివృద్ధి మేడిపండును తలపించేలా ఉందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కానీ సుధీర్




రెడ్డి అద్భుతాలు చేశానని చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఓట్ల కోసమే 118 జీవో తీసుకొచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.

సామ రంగారెడ్డికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి..

16 ఏండ్లుగా ఎల్బీనగర్ ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డికి ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వేంకటేశ్వర రెడ్డి నేతృత్వంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి మీ ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రశాంత్ నగర్ కాలనీ వాసులను స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో కోరారు. ఈ కార్యక్రమంలో తడకమళ్ల విజయ్ కుమార్, కొత్త రవీందర్ గౌడ్, ప్రశాంత్ నగర్ కాలనీ కార్యదర్శి బాలాజీ నాథ్, కాలనీ సంక్షేమ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా బిర్సా ముండా జయంతి

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదురుగా బుధవారం ఆదివాసి గౌరవ దివస్ ( బిర్స ముండా 149వ జయంతి )ని ఉస్మానియా ఆదివాసి పీజీ విద్యార్థులు మరియు హైదరాబాద్ ఇతర ఆదివాసి విద్యార్థులు ఆదివాసి విద్యార్థి ఫోరమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి కార్యక్రమంలో అయిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వానవాసి కల్యాణ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు యచ్.కె.నాగు, వీకేపీ కార్యాలయ ప్రముఖ్ కుమార స్వామి, హైకోర్ట్ అడ్వకేట్ వీకేపీ హిత రక్ష ప్రముఖ్ సతీష్ కుమార్, టీజీబీ ఎంప్లాయి బర్కత్ పుర ప్రముఖ్ హరి సతీష్ ,శివరామ కృష్ణ, ప్రొఫెసర్ అప్కా నాగేశ్వర్ రావు,ఓయూ తెలుగు విభాగం హెడ్ ప్రో.సి.ఖాసీం, ఆదివాసీవిద్యార్థులు పాల్గొన్నారు.



# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

- **శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం**
- **ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం**
- **మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**

**శేరిలింగంపల్లి విశాల భారతి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీ నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ ని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని జేపీ నగర్, కాలనీలో ప్రజలను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, మళ్లీ గాంధీకే మా మద్దతు అంటూ ప్రజలు చెబుతున్నారన్నారు.గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు,మన కష్టసుఖాల్లో పాలుపంచుకుని అనునిత్యం మనకు అండగా నిలిచిన నేత గాంధీని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అరెకపూడి గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దామన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధినిచూసి ఇతర పార్టీలకు చెందినవారు పెద్ద సంఖ్యలో పార్టీలో వచ్చి చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారంతా అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని,మీకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లాస్యను గెలిపిద్దాం...సీఎం కానుకిద్దాం





- **కంటోన్మెంట్ లో గెలిచేది బీఆర్ఎస్సే**
- **మంత్రి తలసాని**
- **సాయన్న సానుభూతి, అభివృద్ధి,సంక్షేమం కలిసోస్తుంది**

**కంటోన్మెంట్, విశాలభారతి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జోస్యం చెప్పారు. నియోజకవర్గంలో కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని నిర్వహించిన ఆయన అసంతృప్తి నేతలను బుజ్జగించారు. నియోజకవర్గంలో కారు దూకుడే కనిపిస్తుందని వివరించారు. నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన ఆయన పలుమార్లు స్థానిక నేతలు పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారిని బుజ్జగించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు సాగి గులాబీ జెండాను ఎగిరేసే విధంగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధికి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు గులాబీ జెండాకు బ్రహ్మరథం పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు దివంగత ఎమ్మెల్యే సాయన్న సానుభూతి, ముప్పై ఏళ్ల అనుబంధం నియోజకవర్గంలో స్పష్టంగా కనిపిస్తుందని ఎన్నికల్లో గెలుపుకు కారణమవుతుందని వివరించారు.

నియోజకవర్గ బాధ్యతలు మంత్రి తలసాని ,అభ్యర్థి.ఇప్పటికే పలుమార్లు స్థానిక నేతలతో సమావేశం నిర్వహించి వారిలో ఉన్న విభేదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమావేశం నిర్వహించారు. మరోసారి అభ్యర్థి ఇంటికెళ్లి నేతలతో కలిసి సమీక్షించారు. ముచ్చటగా మూడోసారి స్థానిక బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి ఇంటిలో స్థానిక కార్యకర్తలు పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు.మూడోసారి నిర్వహించిన చర్చలు ఫలించి అసంతృప్తికి చెక్ పెట్టి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోవాలని చెప్పి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చినారు అని చెప్పేసి వార్తలు వస్తున్నాయని, కానీ పూర్తి బాధ్యత వహిస్తానని చెప్పి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సొంత నియోజకవర్గంలో ప్రచారానికే సమయం కేటాయించల్సి వస్తుంది కాగా కంటోన్మెంట్ నియోజకవర్గం పై పూర్తిస్థాయిలో దృష్టి సాధించలేకపోయానని వివరించారు.

ప్రచార బాధ్యతలు ఈ ముగ్గురిదే మంత్రి తలసాని కంటోన్మెంట్ ప్రచారంను ఉధృతంగా నిర్వహించేందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కీలక బాధ్యతలను ముగ్గురికి అప్పగించారు. అభ్యర్థి లాస్య నందిత, బేవరేజెస్ చైర్మన్ గజ్జెల నగేష్, యువ నాయకురాలు నివేదిత ఈ ముగ్గురికి ప్రచార బాధ్యతలు అప్పగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇక ప్రచారంలో దూకుడు పెంచి ప్రజలను మెప్పించి ఓట్లు దండుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రచారంలో దివంగత నేత సాయన్న సేవలను మరువద్దని నియోజకవర్గంలో ఆయన సానుభూతి పని చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తమకు కలిసొస్తాయని, స్థానిక కార్యకర్తలే తమ బలమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.బీఆర్ఎస్ కార్యకర్తలే తమ బలం, బలగం అని.. వాళ్లందరినీ కడుపులో పెట్టుకుని కాపాడు కుంటామన్నారు.కాంగ్రెస్, బీజేపీలు అభ్యర్థులు, బీఆర్ఎస్ దరిదాపుల్లోనూ లేరని ఎద్దేవా చేశారు.వార్డుల వారీగా బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై ఆయన కీలక సూచనలు చేశారు. ఈనెల 21న మంత్రి కేటీఆర్ రోడ్ షో,25న సీఎం కేసీఆర్ బహిరంగ సభను దిగ్విజయం చేయాల్సిన బాధ్యత నియోజకవర్గ నాయకులు కార్యకర్తలదేని స్పష్టం చేశారు. క్లాసిక్ గార్డెన్స్ లో గురువారం రోజు బీఆర్ఎస్ బూత్ లెవల్ మీటింగ్ తలపెట్టగా,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. క్యాడర్ అంతా సమయానికి క్లాసిక్ గార్డెన్స్ చేరుకొని సమావేశంలో భాగస్వాములు కావాలని సూచించారు.

**సియన్టీ ప్రజల గుండెల్లో సాయన్న.**

దివంగత ఎమ్మెల్యే సాయన్న కంటోన్మెంట్ ప్రజల గుండెల్లో ఉన్నారని మంత్రి తలసాని గుర్తు చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. మరోసారి సీఎం కేసీఆర్ నే ప్రజలు కోరుకుంటున్నారని, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందితను గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలు బీజేపీ ,కాంగ్రెస్ కు క్యాడర్ లేరని.. బీఆర్ఎస్ కు వాడవాడలా క్యాడర్ ఉందని మంత్రి తలసానితేల్చిచెప్పారు.దివంగత ఎమ్మెల్యే సాయన్న గురించి మంత్రి తలసాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సాయన్నతో తనఅనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.కంటోన్మెంట్ లో నీళ్లిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు.24 గంటల కరెంటు,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్,సీఎంఆర్ఎఫ్, రోడ్ల అభివృద్ధి లాంటి ఎన్నో మంచి పనులు చేశామన్నారు.అందుకే ప్రజలంతా గులాబీ పార్టీ వైపు,లాస్యనందితకు మద్దతు పలుకుతున్నారని మంత్రి తలసాని వెల్లడించారు.

# వజ్రేష్ యాదవ్ గెలుపే లక్ష్యం..



- **ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వజ్రేష్ యాదవ్ కూతురు.. డాక్టర్" సరిత**
- **పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తుంగతుర్తి రవి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్..**

**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపుకై ఫిర్జాధీగూడా మున్సిపల్ కార్పొరేషన్ రెండో వార్డులోమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్ ఆధ్వర్యంలో కాకతీయ నగర్ రోడ్ నెంబర్ 2 నుంచి ధరణి కాలనీ సూర్యోదయ నగర్ కాలనీ సుదర్శన్ నగర్ కాలనీ సాయి నగర్ కాలనీ కమలానగర్ కాలనీలలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేస్ యాదవ్, కూతురు డాక్టర్ సరిత ముఖ్యఅతిథిగా, PMC కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి , మేడ్చల్ జిల్లా లీగల్ చైర్మన్ ఒంగేటి ప్రభాకర్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా వర్కింగ్ ప్రెసిడెంట్లు రంజిత్ రెడ్డి, లోడే పవన్ కుమార్ గౌడ్ , ముదిగొండ రమేష్ గారు,సీనియర్ నాయకులు వేముల నాదం గౌడ్, రాష్ట్ర యుత్ కాంగ్రెస్ సెక్రెటరీ మోహన్ కుమార్, ఉపాధ్యక్షులు ఐలేష్ యాదవ్,అధికార ప్రతినిధి కవిడ కుమార్, జంగాచారి, మనిరామ్ నాయక్, యూత్ అధ్యక్షులు బుడిగే ఉదయ్ కుమార్ గౌడ్, మెరుగు వెంకటేష్ యాదవ్, ఉపరి ఉదయ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగరాజు, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, బర్రె నాగరాజు, యూత్ నాయకులు మల్లేష్ నాయక్, భాను ప్రకాష్ రెడ్డి, మహిళ నాయకురాలు నందిత గౌడ్ ,నిర్మల, దేవి, మొదలగు అనేక మంది మహిళలు గడపగడప కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు
- ముచ్చటగా మూడోసారి గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకొని అసెంబ్లీకి పంపిస్తాం
- నాగార్జున హోమ్స్,హెచ్ఎంటి హిల్స్ కాలనీ వాసులు.



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హోమ్స్, హెచ్ఎంటీ హిల్స్ లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు బుధవారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉంది అని,సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని, బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది స్పష్టం చేశారు.ప్రతిపక్షాలకు ఊహ కందని విధంగా మేనిఫెస్టో రూపొందించడం జరిగినదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల,మహిళా, పక్షపాతి,రైతు,రైతు కూలీలు బాంధవుడన్నారు.ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి, సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదని కార్పొరేటర్ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని,అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు, రూ.400 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమని తెలిపారు. ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి రూ.15 లక్షల పెంచడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3, వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయం కొనియాడారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించామని అన్నారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా, తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం, ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.దళిత బంధు,రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ. కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పిర్జాదిగూడలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 22వ డివిజన్ కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజక వర్గం అభ్యర్థి చామకూర మల్లారెడ్డి కి మద్దతుగా,గెలుపు కోసం అభివృద్ధి పథకాలను ఇంటింటికి తిరిగి బుద్ధనగర్ కాలనీలలో తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగ రెడ్డి,యది రెడ్డి,హరినాథ్ రెడ్డి రవీందర్,గోపాల్ రెడ్డి,కపిల్ దేవ్ రెడ్డి,కాలనీవాసులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

**పంగ రాజు**



**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపు ఖాయమని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ రాజు ధీమా వ్యక్తం చేశారు.వజ్రేష్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వవహించిన పంగ రాజు... వజ్రేషన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని కెసిఆర్ ప్రభుత్వం మోసం చేసింది





## ప్రజలను ఓటు అడిగే అర్హత మాధవరం కృష్ణా రావుకు ఎమ్మెల్యేకు లేదు

**కూకట్పల్లి,విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గంలో ఇళ్ల సమస్య తీరలేదు,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వంకు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కుతో బుద్ధి చెప్పాలని బిజెపి జనసేన బలపరిచిన కూకట్పల్లి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రజలకు తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ నేతలు ఏముఖం పెట్టుకుని ఓటు అడుగుతారని సూటిగా ప్రశ్నించారు.బాలానగర్ డివిజన్,అల్లాపూర్ డివిజన్, ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన ప్రజా సమస్యలను తెరమీదికి తీసుకొచ్చారు.. హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. బాలానగర్ 10 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని పేదలు ప్రైవేటు కంపెనీలో పని చేసే వారే ఇక్కడ నివాసం ఉంటారని వారికి కావలసిన కనీస సౌకర్యాలు కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మాధవరపు కృష్ణారావు విఫలమయ్యారని ఆరోపించారు. అల్లాపూర్ డివిజన్లో డ్రైనేజీ రోడ్లపై ఏరులై పారుతుంటే ఎమ్మెల్యే కు చీమ కొట్టినట్టు కూడా లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు,ఎ.సూర్య రావు, శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్,పులిగోల్ల లక్ష్మీ యాదవ్, రాజేష్,నాగరాజు, సునీల్, రమేష్,శివరంజని,వాణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ నాయకులు, బిజెపి మేడ్చల్ జిల్లా సెక్రెటరీ శ్రీ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్, లోక్ సత్తా నాయకులు వంశీ ప్రసాద్, జనసేన నాయకులు సునీంద్ర బాబు , డివిజన్ బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్,బిజెపి నాయకులు సుదర్శన్ ముదిరాజ్, ఉప్పల దామోదర్, మునగాల పద్మారావు, బొంత హరికృష్ణ, కమ్మరి రామకృష్ణ, అంకిత్, శ్రవణ్ కుమార్, మహదేవ్, మోహన్ గౌడ్, కృష్ణ శర్మ, కృష్ణంరాజు, వెంకట్ రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, పాల శ్యాం కుమార్, సాయి కుమార్, మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు..



# ధరణితో దోచుకుని దాచుకున్నారు

- బండి రమేష్
- నియోజకవర్గంలో డబల్ బెడ్ రూములు పంచారని ప్రశ్న?

**కూకట్పల్లి, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ధరణి పోర్టల్ తీసుకువచ్చి ప్రభుత్వం భూములను కబ్జా చేసి దోచుకొని డబ్బులను దాచుకుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ ఆరోపించారు. ఉద్యోగాలు లేవు, పెన్షన్స్ రాదు , కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు, డబుల్ బెడ్ రూమ్ అందలేదు?ఇండ్ల పట్టాలు ఇవ్వలేదు? ఇదేనా అభివృద్ధి అంటే?అని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుతున్న స్థానిక ఎమ్మెల్యే ఓసారి డివిజన్లో పర్యటిస్తే ప్రజా సమస్యలు ఏంటో కళ్ళారా చూడచ్చని ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలానగర్ డివిజన్లోని బాలానగర్ డివిజన్ ఇందిరా నగర్, సి సి నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. సోనియా గాంధీ ఇచ్చిన మాట తప్పదని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత ఆమెకే చెందిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కూకట్పల్లి నియోజకవర్గం నుండి తనను గెలిపిస్తే, ప్రతి సమస్యను పరిష్కారం చేసి ప్రజలకు అండగా నిలుస్తానని వివరించారు.

ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గోట్టేముక్కల వెంకటేశ్వరావు,సిపిఐ నాయకులు కృష్ణ బాలచంద్రం,చారీ,శ్రీనివాస్, నాగిరెడ్డి డివిజన్ అధ్యక్షులు మధు ప్రసన్న కుమార్, మహిళా అధ్యక్షరాలు రేణుక యూత్ అధ్యక్షులు భరత్, నరేష్ , నవ్య, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి
- నియోజకవర్గంలో అభివృద్ధి చూసే పార్టీలో చేరికలు
- విపక్షాల మోసపూరిత హామీలను నమ్మొద్దని పిలుపు

**మహేశ్వరం, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం గ్రామంలోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 15 మంది నాయకులు , వార్డు మెంబర్లు స్థానిక నాయకుడు వీరబాబు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. నియోజక వర్గంలో వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఆమె వివరించారు. నియోజక వర్గంలో ఇంకా అభివృద్ధి చెందాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో కల్లెం వంశీ, భరత్ నాయక్, శ్రీకాంత్ గౌడ్, హరీశ్, గనీ, హన్మంతు, మహేశ్, శ్రీకాంత్ పటేల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, సీనియర్ నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మినాజ్‌పటేల్, మునగపాటి నవీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు దుద్దు క్రిష్ణయాదవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నియోజకవర్గంలో విస్తృత ప్రచారం**

మంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం మండల పరిధిలోని దావుద్‌గూడ, పెద్దమ్మతండ, పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్,బాచుపల్లి, జైత్వారం, కొత్తగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలకు మోస పూరితమైన వాగ్దానాలు చేస్తున్నారని వారి మాటలను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలనను అందిస్తున్నారని చెప్పారు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

- అనేక పార్టీలు నజరానాలు ప్రలోభాల తో పార్టీలు మార్చే ప్రయత్నాలు
- ఒక్క రోజు హడావిడి
- నిజం తెలుసుకొని మరల హస్తం గూటికి వచ్చేసిన యువత.
- కార్పొరేటర్ అజయ్ యాదవ్ సమక్షంలో చేరికలు.

**బోడుప్పల్ ,విశాలభారతి:** యువతకు అనేక ప్రలోభాలు చూపించి తమ పార్టీలోకి చేర్చుకున్న యువత నిజం తెలుసుకొని మరలా హస్తం గూటికి చేరుకోవడం కాంగ్రెస్ పార్టీ పట్ల యువతకు ఉన్న నిబద్ధతను తెలుపుతుందని బోడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బుధవారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని కళానగర్ లో కొంత మంది యువతను బీజేపీ నాయకులు అనేక ప్రలోభాలకు గురి చేసి పార్టీలోకి కలుపుకున్నారని తెల్లవారె సరికి నిజం తెలుసుకుని మరలా కాంగ్రెస్ పార్టీలోకి రావాలని నిశ్చయించుకున్నారని అన్నారు. ఈ ఎన్నికలలో ఎన్ని అడ్డంకులు ఎదురైన కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ అపలేరని అన్నారు. కళా నగర్ సీనియర్ నాయకులు తూర్పాటి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 100 మంది కాగ్రెస్ లో తిరిగి చేరడం జరిగింది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వానరసి బిక్షపతి, వానరసి శ్రీశైలం,కె. అర్జున్,వి.కుమార్,కల్లెం మల్లేష్,కల్లెం మహేష్ (చెమ్మక్ ), తూర్పటి సీతరామ్,తూర్పటి అంజి, సదుల అంజి, సదుల చిన్న అంజి, సదుల ధర్మ, సదుల జనార్దన్, సదుల శివకుమార్,సదుల శివాజీ,పస్తాం నరేష్, గగనం నగేష్, కప్పరి మహేష్, కల్లెం మహేష్, కప్పిరి రాము, కప్పారి నరేష్, పస్తాం కుమార్, సదుల సాయిరాం, వానరసి స్వామి, కప్పిరి మహేష్, కల్లెం సంతోష్, తూర్పటి గణేష్,కల్లెం అంజి, సదుల భాస్కర్,కప్పిరి నర్సింహా(కాటమ) మనస్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నవీన్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త, జగదీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# అవినీతి అసమర్థ పాలకులను ఓడిద్దాం

- విజ్ఞతతో ఆలోచిద్దాం.. మన ఓట్లు మనం వేసుకుందాం.
- ఆశీర్వదించండి.. ఒక్క అవకాశం ఇవ్వండి
- పటాన్ చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరువిశాలభారతి:** అవినీతి అక్రమ పాలకులకు బుద్ధి చెప్పేలా ప్రజలందరూ తమ ఓటును బీఎస్పీ పార్టీకి వేసి తనకు అవకాశం ఇవ్వాలని పటాన్ చెరు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కోరారు. బుధవారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా తనకు దీవించి ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి గెలిపిస్తే మాటలు చెప్పి మభ్యపెట్టనని, అభివృద్ధిని చేతల్లో చూపిస్తానని పేర్కొన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తానన్నారు. అమీన్ పూర్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఒక్క అవకాశం కల్పిస్తే అమీన్ పూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపడంతో పాటు ప్రజలకి కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని మరోమారు పునరుద్ఘటించారు. అనంతరం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలువురు యువకులు నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా బిఎస్పీ పార్టీలో చేరారు. వారందరికీ బీఎస్పీ కండువా వేసి నీలం మధు ముదిరాజ్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, అన్వర్ పటేల్, తిరుమల రెడ్డి, దండు జ్ఞానేశ్వర్,కుమార్, వీరేష్,రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**బీఎస్పీకి ఆదరించండి..అవకాశం ఇవ్వండి**
**బీఎస్పీ అభ్యర్థి నీలం మధు సతీమణి కవిత**
**గుమ్మడిదల, అన్నారం గ్రామాల్లో ప్రచారం**

గుమ్మడిదల మండలం గుమ్మడిదల, అన్నారం గ్రామాల్లో బీఎస్పీ తరుపున డీఎస్పీ అభ్యర్థి లీల మధు ముదిరాజ్ సతీమణి కవిత విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఎస్పీ అభ్యర్థిని గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ గుండ్‌మార్సింగ్ పటాన్‌చెరుతో తీర్చనున్నారని తెలిపారు. కూరగాయాల, ఇతర రైతులకు శీతల గిడ్డంగులు నిర్మించి వారికి పండించిన పంటను ధర పలికే వరకూ నిల్వ ఉంచుకునేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. గుమ్మడిద మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నీలం మధు ముదిరాజ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ఏనుగు గుర్తుపై ఓటువేసి గెలిపించేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వారికి తోడుగా అందుబాటులో ఉండే ఎమ్మెల్యేను ఎన్నుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కారు గెలవాలి...సారు రావాలి

- పదేళ్ల పాలన..60ఏళ్ల అభివృద్ధి
- బోయినిపల్లి డివిజన్లో కార్పొరేటర్ ముద్దం ప్రచార జోరు



**కూకట్పల్లి,విశాలభారతి:**
కూకట్పల్లి నియోజకవర్గం బోయిన్పల్లి డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇంటింటి ప్రచారం చేస్తూ స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఓటర్లను చైతన్యం చేశారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని, పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆకాశానంటేలా అభివృద్ధిచేసిందని కొనియాడారు. గులాబి పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముచ్చటగా మూడోసారి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక రాజారెడ్డి కాలనీ, గౌరీ నగర్, సమతా నగర్ లో ఇంటింటా పాదయాత్ర చేసి కారు గుర్తుకు ఓటు వేసి కృష్ణారావును గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, మరోవైపు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, గులాబీ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుచున్నారు..ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్ కర్రే జంగయ్య మక్కల నర్సింగ్ రావు ఏనుగుల తిరుపతి మన్నే ఉదయ్ యాదవ్ సయ్యద్ ఎజాజ్ భాయ్ ఇర్ఫాన్ భాయ్ హరినాథ్ వేణుగోపాల్ రెడ్డి లలిత మల్లేష్ యాదవ్ మట్టి శ్రీనివాస్ బుర్రి యాదగిరి జాంగిర్ కమల్ బాయ్ రాజేశ్వరి వాసు యాదవ్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పటాన్ చెరులో కాట శ్రీనివాస్ గౌడ్ ప్రచారం

- **హోరెత్తిన జై కాంగ్రెస్.. జై కాట నినాదాలు**
- **బయాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు**
- **నిజాముద్దీన్ షహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**
- **కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు ఆసిఫ్, బీజేపి నాయకుడు రాజు**

**పటాన్ చెరువిశాలభారతి :** కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు అసెంబ్లీ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ బుధవారం పటాన్ చెరు పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని బయాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు ఆసిఫ్, బీజేపి నాయకులు రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాట శ్రీనివాస్ గౌడ్ వారిని పార్టీ కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు.ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను, ప్రస్తుత ఎమ్మెల్యే వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ఆయన ప్రచారం చేశారు. అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయినీ ప్రసాద్, సహాయ కార్యదర్శి శివశంకర్, వెంకట్ రాజం, సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ చిన్న ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, డీసీసీ కార్యదర్శి సామయ్య, మాజీ సర్పంచులు జయమ్మ, రాజి రెడ్డి, సంజీవ రెడ్డి, శ్రీహరి, ఎంపీటీసీ యాదగిరి, గోపాల్, మాజీ ఎంపీటీసీ నాగమణి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ జబ్బిర్, జ్యోతి, గోపాల్, మోహన్, సల్మాన్, లింగం గౌడ్, సంజీవ్, కిషన్, కృపయ్య యాదవ్ తదతరులు పాల్గొన్నారు.





# గబాబాయ్,అబ్బాయిల ఎన్నికల ప్రచారం

**మూడోసారి కృష్ణారావును గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి**



**కూకట్పల్లి, విశాలభారతి :** బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయని బాబాయ్ అబ్బాయి ఇద్దరు స్పష్టం చేశారు.కూకట్పల్లి నియోజకవర్గం 115 బోయినపల్లి డివిజన్లో గులాబీ పార్టీని అభ్యర్థి కృష్ణారావును అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు బాబాయ్, అబ్బాయి ఇరువురు కలిసి జోరుగా ప్రచారం చేస్తూ కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో బోయినపల్లి డివిజన్ అద్దంలో మార్చారని వివరించారు. తాగునీరు కష్టాలను తీర్చి,రోడ్ల సౌకర్యం కల్పించి, చెరువులను బాగు చేసి పేదలకు డబల్ బెడ్ రూమ్లను అందించిన ఘనత కృష్ణారావుకి దక్కిందన్నారు. గత 60 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ హయములోనే అమలు అయ్యాయని వివరించారు. నియోజకవర్గంలో బోయినపల్లి డివిజన్ అంటే ఎమ్మెల్యే కృష్ణారావుకు, మమకారము ఎక్కువ అని,ఆయన గెలుపుతో పాటు మెజారిటీ లో కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. బోయినపల్లి డివిజన్లో తమదైన శైలిలో ప్రచారం చేస్తూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేస్తున్నారు బాబాయి అబ్బాయిలు. సారు రావాలి కారు గెలవాలి అంటూ ప్రజలను చైతన్య పరుస్తూ, కారు గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. హ్యాట్రిక్ తో కృష్ణన్న ను ఆశీర్వదించండి అంటూ మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ బోయినపల్లి రిటైల్ కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు మక్కల సత్య నారాయణ ఓటర్లను కోరారు.



# కెసిఆర్ కుటుంబానికి లక్ష కోట్లు ఎలా వచ్చాయి

- **రోడ్లు అద్వాన్నంగా ఎందుకు ఉన్నాయి.**
- **కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ**

**సనత్ నగర్,విశాలభారతి:** తెలంగాణ ఉద్యమానికి ముందు కేసీఆర్ తినడానికి తిండి లేని పరిస్థితులు, స్వరాష్ట్రం సిద్ధించిన తొమ్మిదిన్నర ఏళ్లలో కెసిఆర్ కుటుంబ ఆస్తి లక్ష కోట్లకు ఎలా చేరిందని సనత్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సనత్ నగర్ నియోజకవరంలో బన్సులాల్ పేట డివిజన్లో స్థానిక ప్రజలను కలిసి ఎన్నికల ప్రచారం చేసి, స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటా నీలిమ మాట్లాడుతూ... నగరంలో అభివృద్ధి జరుగుతుంటే పద్మరావు నగర్ లో రోడ్లు, హమాలీ బస్తీ ఎందుకు అంత అధ్వనంగా ఉందని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత ఆశపడిందని, కానీ వారి ఆశలపై కేసీఆర్ నీళ్లు చల్లారన్నారు. ఉద్యోగాలు రాక యువత ఆత్మహత్యలు చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ సాధించింది ఇందుకేనా? అని ప్రశ్నించారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# పదవులు కేసీఆర్ కుటుంబానికి..బాధలు ప్రజలకి

- **స్వీట్లు పంచినట్లు ఇంట్లో పదవులు పంచారు.**
- **రాష్ట్ర ప్రభుత్వం మీద విరుచుకుపడ్డ**
- **కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రష్ యాదవ్....**

**విశాలభారతి,హైదరాబాద్:** మేడ్చల్ నియోజకవర్గం మూడుచింతలపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొల్తూరు,పోతారం, అనంతారమ్, నారాయణపూర్, గ్రామమాలలో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ కార్యాక్రమానికి రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ ZP చైర్మన్ శరత్ చంద్రారెడ్డి. కలిసి పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ . కార్యక్రమములో మాట్లాడుతూ 10 సంవత్సరాలలో పెరిగింది ఏమైనా ఉందీ అంటే అది అవినీతి మాత్రమేనని. త్యాగాలు చేయని కుటుంబానికి అధిక సంఖ్యలో పదవులు ఎందుకు అని , రాష్ట్ర ఏర్పాటులో అమరులైన బాధలు పడ్డ కుటుంబానికి ఒక పదవీ కూడా ఇవ్వలేదు అని స్వీట్లు పంచినట్లు ఇంట్లో పదవులు పంచారని రాష్ట్ర ప్రభుత్వం మీద విరుచుకుపడ్డారు. పైన కేసీఆర్ ని స్పూర్తిదాయకంగా తీసుకోని ఇక్కడ మల్లారెడ్డి కూడ ఆయన దారిలో నడుస్తున్నారని ఎద్దేవా చేశారు.





విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
07
గురువారం,
16 నవంబర్ 2023
హైదరాబాద్



# చర్చకు నేను సిద్ధం... నువ్వు సిద్ధమా మల్లారెడ్డి..?

- పెడరేషన్. నీందలు వేస్తే సాహించేది లేదు.
- పెడరేషన్ చెర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపోలు రాములు

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఫెడరేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు రాపోలు రాములు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లారెడ్డి తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడుతూ..ఇష్టం వచ్చిన పదాలను వాడుతూ మాట్లాడితే ఊరుకునేది లేదని, దమ్ముంటే నిజ నిర్ధారణ జరపాలని, లేనియెడల తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఫెడరేషన్ నేపథ్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, 30 ఏళ్ల చరిత్ర కలిగినది ఫెడరేషన్ అని అలాంటి ఫెడరేషన్ నీ సొంత రాజకీయం కోసం వాడుకోవడం తగదు అని,ఏదైనా ఉంటే చర్చకు రా నేను సిద్ధం అంటూ రాపోలు రాములు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షులు చెంచల నరసింగ్ రావు, రామకృష్ణ,ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో అక్షరాభ్యాసం

- వినూత్న రీతిలో అక్షరాభ్యాసం.
- గురువులే అర్చకులు, ఆర్ట్స కళాశాలయే ఆలయంగా



**సికింద్రాబాద్, విశాలభారతి:** సాధారణంగా సమాజంలో ప్రతి ఒక్కరు నేటి దంపతులు తమ పిల్లల అక్షరాభ్యాసం ఆలయం, చర్చి, మసీదుల లో అక్షరాభ్యాసం చేస్తారు. కానీ ఆర్ట్స్ కళాశాల ఆలయంగా, తన గురువు లే తన కుమార్తె అర్చకులు గా మరి అక్షరాభ్యాసం చేసిన ఘటన ఓయూ ఆర్ట్స్ కళాశాల వేదికగా జరిగింది. పూర్తి స్థాయిలో వివరాల్లో వెళ్ళితే ఆర్బిఐ లో ప్రధాన ఉద్యోగి, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి బెల్లంకొండ వీరబాబు, స్వప్న దంపతుల ప్రధమ పుత్రికకు దాక్షిణ్య క్యాస్ట్రో ( నోమి ), అక్షరాభ్యాసాన్ని బుధవారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆవరణలో నిర్వహించి ఉస్మానియా యూనివర్సిటీ పై తనకున్న ప్రేమను చాటుకున్నాడు. ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ చింత. గణేష్, తెలుగు శాఖ అధ్యక్షులు చింతకింది ఖాసిం, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ప్రో. కొండా నాగేశ్వర్ ఆచార్యుల చేతుల మీదగా అక్షరాభ్యాసం ఆనంద డోలికల మధ్యన జరిగింది.తను చదివిన చారిత్రాత్మక వందేళ్ళ యూనివర్సిటీలోనే తన కూతురి అక్షరాభ్యాసం చేయించడం ఎంతో గర్వంగా ఉందని వీరబాబు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ. విద్యాలయాన్నే దేవాలయంగా భావించిన బి. వీరబాబు ను అధ్యాపకులు, సహా విద్యార్థులు, ఉద్యోగులు పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొని వీరబాబు కుటుంబ సభ్యులను అభినందించారు.



# కూకట్పల్లి నియోజకవర్గం గడపగడపకి కాంగ్రెస్

- కాంగ్రెస్ విజయానికి ఆరు గ్యారెంటీ పథకాలే కీలకం
- బండి రమేష్ విజయం కోసం ప్రచారంలో దూసుకుపోతున్న బండి లకుమాదేవి



**కూకట్పల్లి,విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ ఎన్నారైస్ ఏ కాలనీలో నగ్మాదేవి ఇంటింటా ప్రచారం చేపట్టారు. కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ గెలుపు కోసం తన భార్య బండి లకుమాదేవి ఇంటింటికి వెళ్లి చేయి గుర్తుకు ఓటు వేసి బండి రమేష్ ని గెలిపించండి అంటూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు.ఆరు గ్యారెంటీ పథకాలలో కాంగ్రెస్ పార్టీ మహిళలకి పెద్దపేట వేశారు కాబట్టి చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ని గెలిపించాలి అని అన్నారు.. కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు స్థానిక లీడర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- ప్రతిపక్షాల మోసపు మాటలు నమ్మొద్దని పిలుపు



**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎల్బీనగర్‌నియోజకవర్గంలో బీఆర్ఎస్‌జెండా ఎగరేసి తీరుతానని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నియోజకవర్గంలోని లింగోజిగూడ, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో పర్యటించారు. ముందుగా లింగోజిగూడ డివిజన్‌లో బీఆర్ఎస్‌డివిజన్ మాజీ ప్రెసిడెంట్ తిలక్ రావు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో రమేష్, రమణ, రాంలింగం, జగదీష్, యశ్వంత్,హేమంత్, శ్రీనివాస్, ప్రమోద్ ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో ప్రతి పక్షాలకు స్థానం లేదన్నారు. విపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నాగోల్‌డివిజన్‌లో..**

నాగోల్ డివిజన్ లోని సౌత్ ఎండ్ పార్క్, సెవెన్ హిల్స్, ద్వారకా నగర్, డీపీ నగర్, సాయి సప్తగిరి కాలనీ, జనప్రియ ఎంక్లేవ్, శ్రీసాయి నగర్, సాయి రాఘవేంద్ర కాలనీ, కీర్తన ఎంక్లేవ్, మధురానగర్ ఫేజ్ 1,2, ధనలక్ష్మి నగర్, బృందావన్ కాలనీ, ఆదిత్య నగర్, విజయ గార్డెన్స్,న్యూ అజయ్ నగర్, అయోధ్య నగర్,శివాణి నగర్, శ్రీనివాస్ కాలనీ, బండ్లగూడ విలేజ్ పార్ట్ లో కాలనీవాసుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ముక్తకంఠంతో మాట్లాడుతూ ఈ నియోజకవర్గన్నీ అభివృద్ధి చేసిన ఘనత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు చిరంజీవి, సుర్వీ రాజు గౌడ్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

**మన్సూరాబాద్‌లో...**

మన్సూరాబాద్ సహారా రోడ్డులోని ఎంఈ రెడ్డి ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్‌నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. హాజరైన సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గం మీద అవగాహన లేని కొత్త, కొత్త నాయకులు పడుతున్నారు. వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. మధుయాష్కీగౌడ్ నిజామాబాద్‌నుంచి తరిమికొడితే ఇక్కడ వచ్చి పడ్డాడన్నారు. నిజామాబాద్ లో చెల్లని రూపాయి హైదరాబాదులో చెల్లుతుందా? అని పేర్కొన్నారు. ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి టిక్కెట్లు అమ్ముకుంటు రేటెంత రెడ్డి గా మారాడని సుధీర్ రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు టిక్కెట్లు అమ్ముకునే వ్యక్తి రేపు రాష్టాన్ని అమ్మడని నమ్మకం ఏమిటి? ఎల్బీనగర్‌ప్రజలు కూడా ఆలోచించాలన్నారు. బీజేపీ నుంచి పోటీ చేస్తున్న సామ రంగారెడ్డి సొంత బంధువుల పొలాలు కబ్జా పెట్టడం వల్ల వారి బంధువులే వారి మీద దాడి చేయడం నిజం కాదా అని తెలిపారు.ఇంట్లో వారే ఆయనకు ఓట్లు వేయరు. మరి ప్రజల ఓట్లు ఎట్లా వేస్తారని అన్నారు. దొంగలకు, కబ్జాకోరులకు నియోజకవర్గంలో స్థానం లేదని సుధీర్‌రెడ్డి ఫైర్‌అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, బొగ్గారపు దయానంద్ తదితరులు పాల్గొన్నారు.







# అభివృద్ధి చేశా ఆశీర్వదించండి

**ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ**

**శేరిలింగంపల్లివిశాల భారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం అని బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రాంగూడలో ఆయన ప్రచారం నిర్వహించారు. రంగనాథ స్వామి దేవాలయంలో, హనుమాన్ ఆలయంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబాతో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గాంధీకి అడుగడుగునా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని వివరించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ. 9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని అన్నారు. నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**భారతీనగర్ డివిజన్ లో ఎన్నికల ప్రచారం..**



ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో స్థానిక కార్పొరేటర్ సింధూ ఆదర్శరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. అలాగే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. భారతీనగర్ లో గాంధీ ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, ఏరియా కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే కొండాపూర్ డివిజన్ పరిధి లోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి గాంధీ కుమారుడు పృథ్వీ గాంధీ, కోడలు భార్గవి, కుమార్తె ప్రణీత గాంధీలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.